## కాంగ్రెస్ వస్తే రైతులకు కష్టకాలమే..



పర్వతగిరి: తెలంగాణల 24గంటల కరెంటు వద్దని చెప్తున్న కాంగ్రెస్ పార్టీ వస్తే రైతులకు కష్టకాలమే. రైతుల కష్టాల గురించి తెలుసుకుని ఎంతో మేలు చేస్తున్న కేసీఆర్‌కు అందరం మద్దతు ఇస్తం. గతంలో కాంగ్రెస్ పాలనలో రాత్రి పూట కరెంటుతో అనేక మంది రైతులు ప్రమాదాల పాలయ్యారు. పగటిపూట కరెంటు ఇవ్వకుండా గతంలో ఇబ్బంది పెట్టిన కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలి. పొద్దంతా కష్టపడి, రాత్రి పొలాలకు నీళ్లు పెట్టుకునేందుకు వెళ్లాలంటే రైతులు అనేక ఇబ్బందులు పడెటోళ్లు. ధరణి తీసేస్తే రైతుల భూముల కాడ పంచాయితీలు వస్తాయి. సీఎం కేసీఆర్ ధరణి తేవడం వల్ల కష్టాలు తప్పాయి. అందుకే అందరం బీఆర్ఎస్‌ను గెలిపిస్తం.

*- దొనికెన ఐలమ్మ, మహిళా రైతు, పర్వతగిరి మండలం*

## కరెంటు కష్టాలు పోయినయ్..



పర్వతగిరి: కాంగ్రెస్ పాలనలో కరెంటు కష్టాలు శాన ఉండేటియి. కాంగ్రెస్ వస్తే మూడు గంటల కరెంటు ఇస్తామని చెబుతున్నరు. గతంలో మాదిరిగానే రైతాంగాన్ని ఆగం చేయడానికి వాళ్లు కుట్ర చేస్తున్నట్లుంది. 10 హెచ్‌పీ మోటర్లు ఎక్కడి నుంచి తేవాలె? కరెంటు ఇస్తరో లేదో. ట్రాన్స్‌ఫార్మర్లు పనిచేస్తయో లేదో తెల్వదు. పంటలు నీళ్లు లేక ఎండిపోయే పరిస్థితి మళ్లీ వస్తుంది. అందుకే బీఆర్ఎస్ పార్టీని గెలిపించి, కేసీఆర్ సారును మళ్లీ సీఎం చేయాలి. కాంగ్రెస్ నాయకులకు రైతుల కష్టాల గురించి తెల్వదు. సీఎం కేసీఆర్ రైతుబంధు, రైతుబీమా ఇస్తున్నరు. బీఆర్ఎస్ పార్టీ గెలిస్తే తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతది. కేసీఆర్ సారుకు రైతులు రుణపడి ఉంటారు.

*- సముద్రాల మల్లయ్య, రైతు, పర్వతగిరి మండలం*

# బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం

- కారు గుర్తుకు ఓటు వేయాలి
- నన్ను మూడోసారి ఆశీర్వదించాలి
- మ్యానిఫెస్టోతో పేదలకు మరింత లబ్ధి
- బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్
- పర్వతగిరిలో ఇంటింటా ప్రచారం, రోడ్‌షో



ఎమ్మెల్యే అరూరిని గజమాలతో సత్కరిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ, నాయకులు



పర్వతగిరి రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరూరి

పర్వతగిరి, నవంబర్ 27: బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం జరిగాయని బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. సోమవారం రాత్రి మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం, రోడ్ షో నిర్వహించారు. గ్రామంలోని పార్టీ కార్యకర్తలు, మహిళలు, డప్పుచప్పుళ్లు, కోలాటాలతో ఘనస్వాగతం పలికారు. ఇంటింటా ప్రచారంలో కారు గుర్తుకు ఓటు వేసి తనను మూడోసారి గెలిపించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేదలకు మరింత లబ్ధి చేకూర్చేలా ఎన్నికల మ్యానిఫెస్టో రూపొందించారని, దాని వల్ల రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు మేలు జరుగుతున్నదన్నారు. ఇక్కడి కాంగ్రెస్ అభ్యర్థి అవగాన లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కనిపించడంలేదా? అని ప్రశ్నించారు. తాము చేసిన పనులను కాంగ్రెస్ వచ్చిన తర్వాత చేస్తామనడం వారికే చెల్లిందన్నారు. బీజేపీ అభ్యర్థికి డిపాజిట్ కూడా రాదని చెప్పారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలన్న రేవంత్‌రెడ్డిని, వారి అభ్యర్థులను తెలంగాణ నుంచి తరిమేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కేసీఆర్ సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజలకు రక్ష అన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని ఎత్తులు వేసినా చివరికి నియోజకవర్గంలో ఎగిరేది గులాబీ జెండా మాత్రమేనని ధీమా వ్యక్తం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. సర్పంచ్ చింతపట్ల మాలతీ సోమేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ మనోజ్‌కుమార్, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు, మాజీ ఎంపీపీ రంగు రజిత, పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమార్‌గౌడ్, ఉపసర్పంచ్ జనార్ధన్‌గౌడ్, గోనె సంపత్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే అరూరిని సర్పంచ్ మాలతీ సోమేశ్వర్‌రావు, ఎంపీటీసీ రాజు నేతృత్వంలో గజమాలతో ఘనంగా సత్కరించారు.

## బీఆర్ఎస్ వైపే పద్మశాలీలు: ఈగ మల్లేశం

వర్ధన్నపేట, నవంబర్ 27: పద్మశాలీలు బీఆర్ఎస్‌కే సంపూర్ణ మద్దతుగా నిలుస్తున్నారని పార్టీ వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల ఇన్‌చార్జి, జాతీయ పద్మశాలీ సంఘం నాయకుడు ఈగ మల్లేశం అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్‌కు మద్దతుగా వర్ధన్నపేట పట్టణానికి చెందిన పద్మశాలీలు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన సంస్కరణలతో పద్మశాలీలు ఆర్థికంగా ప్రగతి సాధిస్తున్నారని తెలిపారు. గతంలో ఉపాధి లేక ఉపాధి కోసం సూరత్, బీమండి, ముంబైలకు వలస వెళ్లేవారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే అరూరి వర్ధన్నపేట పట్టణానికి చెందిన పద్మశాలీలు అండగా నిలుస్తున్నారని చెప్పారు. జడ్పీటీసీ మార్గం భిక్షపతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, బీఆర్ఎస్ నాయకులు సిలువేరు కుమారస్వామి, తుమ్మల యాకయ్య, పద్మశాలీ సంఘం నాయకులు సారంగపాణి, ఉపయోగం, పెద్దూరి రాజ్‌కుమార్, సంజీవ, ప్రభాకర్, సురేశ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఈగ మల్లేశం

## దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి

ఐనవోలు, నవంబర్ 27: కాంగ్రెస్ పార్టీ నాయకులు దిగజారుడు రాజకీయాలను మనుకోవాలని జడ్పీ వైస్‌చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు అన్నారు. మండలంలోని నందనంకు చెందిన యాదవ సంఘం అధ్యక్షుడు తోటకూరి సోమయ్య, సోదరులను స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆదివారం బలవంతంగా ఆ పార్టీ కండువా కప్పారని, ఆయన చేరికను ఖండిస్తూ సోమవారం జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నట్లు ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులను బలవంతంగా పార్టీలోకి లాక్కోవడం సరికాదన్నారు. సర్పంచ్ యాకర మంజుల, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్, పార్టీ గ్రామ అధ్యక్షుడు జున్న లవణ్, దేవదాసు, నర్సింగం, యాదవ సంఘం నాయకులు యాదగిరి, ఎల్లయ్య, కుమారస్వామి, రాములు, కుమారస్వామి, రాములు, అనిల్, రాజు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లోనే ఉన్నట్లుగా ప్రకటిస్తున్న సోమయ్య, యాదవ నాయకులు

## బీఆర్ఎస్‌లో 50 మంది చేరిక

కాశీబుగ్గ, నవంబర్ 27: పైడిపల్లి 126వ బూత్ కన్వీనర్ లింగం సాంబమూర్తి, ఇట్యాల శ్రీనివాస్, లింగం రాంబాబు ఆధ్వర్యంలో 50 మంది సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారు ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం చేశారు. వరంగల్ పీఏసీఎస్ చైర్మన్ ఇట్యాల హరికృష్ణతో పాటు జిల్లా నాయకుడు జన్ను అనిల్‌కుమార్ మాట్లాడారు. పైడిపల్లి అధ్యక్షుడు పండుగ రవీందర్‌రెడ్డి, మాజీ డైరెక్టర్ జన్ను రాజయ్య, కొండ కిశోర్ కుమార్, ఇట్యాల చిన్న సతీశ్, గట్టు సంపత్, పల్లం భిక్షపతి పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో నాయసాని సాంబమూర్తి, రమేశ్, కుమార్, కార్తీక్, నవరతన్, శశివర్ధన్, వెంకటేశ్, బూరం రాజేశ్, సందీప్, శ్రీధర్, సిద్దు, లక్ష్మీనారాయణ, బంటి, పులిశేరి శివ, సాయివర్ధన్, సాయికిరణ్, బూరం రాకేశ్, జంగ సాయిచరణ్, గండ రవితేజ, బూరం సాత్విక్, చందనిఖిల్ ఉన్నారు.



బీఆర్ఎస్ పార్టీలో చేరిన పైడిపల్లి వాసులు

## బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

వర్ధన్నపేట, నవంబర్ 27: బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్ గెలుపు కోసం సోషల్ మీడియా ప్రతినిధులు సోమవారం మండల కేంద్రంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పదేళ్లుగా ఎమ్మెల్యే అరూరి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధితోపాటు రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మండలంలోని పలు గ్రామాల్లోనూ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మోడల్ ఈవీఎంను తీసుకెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

### అన్నారంలో..

పర్వతగిరి: రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్‌కు అండగా నిలవాలని బీఆర్ఎస్ నాయకులు సోమవారం మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం చేశారు. లక్ష ఓట్ల మెజారిటీతో హ్యాట్రిక్ సాదించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అన్నారంలో సర్పంచ్ యశోద, మాజీ సర్పంచ్ జడల పద్మ ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు.



కాశీబుగ్గ: కొత్తపేటలో ఇంటింటా ప్రచారం

### 3వ డివిజన్‌లో..

కాశీబుగ్గ: ఎమ్మెల్యే అరూరి రమేశ్ చేసిన అభివృద్ధి చూసి కారు గుర్తుకే ఓటు వేయాలని 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షీభారాణీ అనిల్ అన్నారు. సోమవారం 3వ డివిజన్ కొత్తపేటలో అధ్యక్షుడు బొచ్చు రాజు ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ సర్కార్ చేసిన అభివృద్ధి పనులు, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. షీభారాణి మాట్లాడుతూ విలీన గ్రామాలను అన్నివిధాలా అభివృద్ధి చేసిన ఘనత అరూరికే దక్కుతుందన్నారు. వర్ధన్నపేట డివిజన్ల ఫోరం కన్వీనర్ నేరెళ్ల రాజు, ఇసంపెల్లి శ్రీనివాస్, బింగి మధుసూదన్, కొండ కుమారస్వామి, నాగవరపు సుధాకర్, లంక రాజగోపాల్, నేరెళ్ల భిక్షపతి, చింతాకుల తిరుపతి, ఇసంపెల్లి సంజీవ, రమేశ్, బాబురావు, రవి, సుదర్శన్, నూతి తిరుపతి, ఇందూరి రంజిత్, సోనబోయిన కుమారస్మావి, సదిరం కుమార్, మేకల నవీన్, చెన్నమల్ల బద్రీ, గుర్రం కోమల, కదిరికంటి జయ, లంక సత్య, బుర్ర లావణ్య, కొండ స్వర్ణలత, షాబాద్ భద్రయ్య, పిట్టల రాజు పాల్గొన్నారు.

### అరూరికి గౌడ కులస్తుల మద్దతు


హసన్‌పర్తి: బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్‌కు గెలుపుకోసం గ్రేటర్ 66 డివిజన్ హసన్‌పర్తిలో గౌడ సంఘాల జేఏసీ జిల్లా కన్వీనర్ చిర్ర రాజు ఆధ్వర్యంలో గౌడ సంఘం నాయకులు సోమవారం రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు చేసి వారి మద్దతును ప్రకటించారు. గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, జేఏసీ గౌడ సంఘాల జిల్లా అడ్వైజర్ వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్, హసన్‌పర్తి గౌడ సంఘం అధ్యక్షుడు వల్లాల గణేశ్, వల్లాల యాదగిరి, అటికం రవీందర్‌గౌడ్, మడ్డి శ్రీనివాస్, ఆరెపెల్లి శ్రీనివాస్, రవీందర్, పాల్గొన్నారు.



వర్ధన్నపేటలో సోషల్ మీడియా ప్రతినిధుల ప్రచారం



హసన్‌పర్తి: రేణుక ఎల్లమ్మ ఆలయంలో మద్దతు



పర్వతగిరి: అన్నారంలో అరూరి గెలుపు కోరుతూ..